సంపుటి: 1 | సంచిక: 188 | పేజీలు: 6 | వెల: 2/- https://yaadharthavaadhi.in సోమవారం, 6 ఫిబ్రవరి 2023
Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag



# భారత్.. అమెరికా కంటే ధనిక దేశం

## దేశ పరిస్థితులు చూశాకే టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చామన్న కేసీఆర్

- తెలంగాణలో వచ్చిన మార్పు దేశమంతటా రావాలి
- నాగలి పట్టే చేతులు శాసనాలు చేయాలి
- మహారాష్ట్రలో అనేక నదులున్నా నీటి కరువు ఎందుకు?
- చిత్తశుద్ధితో పనిచేస్తే దేశంలోని ప్రతి ఎకరాకు నీళ్లు
- నాందేడ్ బీఆర్ఎస్ బహిరంగ సభలో సీఎం కేసీఆర్

**నాందేడ్ ఫిబ్రవరి 5 యదార్థ వాది** దేశంలో సమూల మార్పులు తీసుకొస్తామని తెలంగాణ సీఎం కేసీఆర్ అన్నారు. దేశ పరిస్థితులను చూశాక టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్ గా మార్చామని చెప్పారు. తెలంగాణలో వచ్చిన మార్పు దేశమంతటా రావాల్సి ఉందని వ్యాఖ్యానించారు. భారత్ పేద దేశం కాదని, అమెరికా కంటే ధనిక దేశమని, బుద్ధి జీవుల దేశమని చెప్పుకొచ్చారు. ఆదివారం మహారాష్ట్రలోని నాందేడ్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ బహిరంగ సభలో కేసీఆర్ మాట్లాడారు. తాము ఎన్నాళ్లో ఎదురు చూశామని, ఇప్పుడు సమయం వచ్చిందని, నాగలి పట్టే చేతులు శాసనాలు చేయాల్సిన టైం వచ్చిందని చెప్పారు. ఎన్నికల్లో అభ్యర్థులు కాదని, ప్రజలు, రైతులు గెలవాలని అన్నారు. దేశంలో వనరులు సమృద్ధిగా ఉన్నాయని చెప్పారు. దేశంలో ఉన్నంత సాగు యోగ్యమైన భూమి మరెక్కడా లేదని, కానీ ప్రజలు వంచనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహారాష్ట్రలో అనేక నదులు ఉన్నా నీటి కరువు ఎందుకని ప్రశ్నించారు. 75 ఏళ్ల స్వతంత్ర భారతంలో ఎన్నో కూటములు పాలన చేశాయని, కానీ మనదేశం ఆశించిన అభివృద్ధి సాధించలేదని అన్నారు. దేశంలో సమూల మార్పులు రావాల్సిన అవసరం ఉందని, దేశ నాయకత్వంలో మార్పు వస్తేనే ప్రగతి సాధ్యమని చెప్పారు. "స్వాతంత్ర్యం తర్వాత కాంగ్రెస్ 54 ఏళ్లు, బీజేపీ 16 ఏళ్లు పాలించాయి. ఏం సాధించాయి? రెండూ పరస్పరం ఆరోపణలు చేసుకుంటూ ఉంటాయి. మాంజాలు, విగ్రహాలు, పతంగులు, చివరికి జాతీయ జెండాలు కూడా చైనా నుంచే వస్తున్నాయి. దేశమంతటా చైనా బజార్లు ఎందుకు ఉన్నాయి?" అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ చేస్తున్నది రాజకీయ పోరాటం కాదని, జీవన్మరణ పోరాటమని చెప్పారు. 'అబ్ కీ బార్.. కిసాన్ సర్కార్' నినాదంతో ముందుకు వచ్చామని కేసీఆర్ చెప్పారు. ప్రపంచంలోనే అతి పెద్ద రిజర్వాయర్ చిన్న దేశంలో ఉందని, మరి ఇంత విశాల భారత్ లో కనీసం 2 వేల టీఎంసీల రిజర్వాయర్ ఎందుకు లేదని కేసీఆర్ ప్రశ్నించారు. రాష్ట్రాల మధ్య జల వివాదాలను పరిష్కరించడం లేదని ఆరోపించారు. చిత్తశుద్ధితో పనిచేస్తే దేశంలో ప్రతి ఎకరాకు నీళ్లు ఇవ్వవచ్చని చెప్పారు. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీటిని సరఫరా చేయొచ్చని తెలిపారు.



## చైనా బెలూన్‌ను కూల్చేసిన అమెరికా

తగిన ప్రతిఫలం ఉంటుందని అగ్రరాజ్యానికి చైనా హెచ్చరిక



2లో..



2లో..

## సుప్రీంలో మరో తెలుగు జడ్జి

హైదరాబాద్ కు చెందిన పీవీ సంజయ్ కుమార్‌కు అవకాశం

## సైకో పోయి.. సైకిల్ పాలన రావాలి

పాదయాత్రలో ముద్దులు.. పాలనలో పన్నులతో గుద్దుతున్నారు
జగన్‌పై లోకేష్ ఫైర్.. కొడాలి నానికి వార్నింగ్



**చిత్తూరు ఫిబ్రవరి 5 యదార్థవాది** లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గంలో కొనసాగుతోంది. ఈ సందర్భంగా తవణంపల్లి వద్ద లోకేష్ మాట్లాడుతూ సీఎం జగన్‌పై తీవ్ర స్థాయిలో ఫైరయ్యారు. ముఖ్యమంత్రి జగన్ బయటికి వస్తే పరదాల మాటున ఉంటున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలని చూస్తేనే సీఎం జగన్ భయపడుతున్నారని, ఇక, సీబీఐని చూస్తే వణికిపోతున్నారని సెటైర్లు వేశారు. యువత భవిష్యత్ బాగుండాలన్నా, ఉద్యోగాలు రావాలన్నా, సైకో పోయి, సైకిల్ రావాలని లోకేష్ వ్యాఖ్యానించారు.



## కళాతపస్వికి చంద్రబాబు నివాళులు

**హైదరాబాద్ ఫిబ్రవరి 5 యదార్థవాది** కళాతపస్వి చిత్రపటానికి నివాళులుదిగ్గజ దర్శకుడు, కళాతపస్వి కె.విశ్వనాథ్ గురువారం రాత్రి కన్నుమూసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, టీడీపీ అధినేత చంద్రబాబు హైదరాబాదులోని కె.విశ్వనాథ్ నివాసానికి ఆదివారం వెళ్లారు. అక్కడ కళాతపస్వి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా కె.విశ్వనాథ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. 92 ఏళ్ల కె.విశ్వనాథ్ గత కొంతకాలంగా వయసు రీత్యా వచ్చే ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు.

## అసెంబ్లీ రద్దు రాష్ట్రపతి పాలన..!

- ఫిబ్రవరి నెల చివరి నాటికి తెలంగాణ అసెంబ్లీ రద్దు
- రాష్ట్రపతి పాలన వస్తుందని జోస్యం
- రాజకీయ సన్యాసం అంటూ ఉత్తమ్ సంచలన వ్యాఖ్యలు



2 లో..

## నేటి నుంచి రేవంత్ పాదయాత్ర



- మేడారం సమ్మక్క సారలమ్మ గుడి నుంచి ప్రారంభం
- తొలిరోజు రామప్ప వరకు కొనసాగనున్న యాత్ర
- హత్ సే హత్ జోడో యాత్ర

**హైదరాబాద్ ఫిబ్రవరి 5 యదార్థవాది** కాంగ్రెస్ పార్టీ హత్ సే హత్ జోడో అభియాన్‌లో భాగంగా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేపట్టనున్న పాదయాత్ర నేటి నుంచి ప్రారంభం కానుంది. మేడారంలోని సమ్మక్క సారలమ్మ ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రేవంత్ తన పాదయాత్రను అక్కడి నుంచే ప్రారంభిస్తారు. అక్కడి నుంచి మొదలైన పాదయాత్ర తొలిరోజు రామప్ప గ్రామానికి చేరుకోనుంది. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పాదయాత్ర ప్రారంభం కానుంది. హత్ సే హత్ జోడో అభియాన్‌లో భాగంగా చేయనున్న రేవంత్ పాదయాత్ర . మేడారంలో సమ్మక్క సారలమ్మ ఆలయం నుంచి ప్రారంభం కానుంది. ఈ మేరకు రేవంత్ రెడ్డి ఉదయం

మిగతా 2లో..

## బడ్జెట్ ప్రతిపాదనలకు మంత్రి మండలి ఆమోదం

- సీఎం కేసీఆర్ అధ్యక్షతన మంత్రి మండలి సమావేశం
- అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న మంత్రి హరీశ్

**హైదరాబాద్ ఫిబ్రవరి 5 యదార్థవాది** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముగిసింది. ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన ప్రగతి భవన్‌లో కేబినెట్ భేటీ జరిగింది. వార్షిక బడ్జెట్ ప్రతిపాదనలపై చర్చించిన మంత్రి మండలి ఆమోదం తెలిపింది. సోమవారం అసెంబ్లీలో ఆర్థికమంత్రి హరీశ్‌రావు బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. ఈ బడ్జెట్ పై రాష్ట్రంలోని వివిధ వర్గాలు ఎన్నో ఆశలు పెట్టుకుని ఎదురు చూస్తున్నాయి. ఈ ఏడాదే ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రభుత్వం ప్రజాకర్షక బడ్జెట్ ను ప్రవేశ పెట్టే అవకాశం కనిపిస్తోంది. 202324 బడ్జెట్ లో సంక్షేమానికి నిధులను పెంచుతారా లేదా అన్న చర్చ మొదలైంది. కాగా, ఈ నెల 8న బడ్జెట్ పై సాధారణ చర్చ ఉంటుంది. 9,10,11 తేదీలలో పద్దులపై చర్చ జరగనుంది. ఈ నెల 12న సభలో ప్రభుత్వం ద్రవ్య వినిమయ బిల్లును ప్రవేశ పెట్టనుంది. అదే రోజున బిల్లుకు సభ ఆమోదం తెలపనుంది. అనంతరం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ముగుస్తాయి.



**మదనాపురం, ఫిబ్రవరి 5 యదార్థవాది :** మదనాపురం మదనాపురం మండలంలోని అజ్జకొలు గ్రామ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఆదివారం గ్రామ సర్పంచ్ వాకిటి బ్రహ్మమ్మ సత్యం పూలమొక్కలతో పాటు ఇతరత్ర మొక్కలను నాటించారు. మన ఊరు మనబడిలో ఎంపికైన ప్రాథమిక పాఠశాలలోని పనులు పూర్తవుతున్న సందర్భంగా ఆహ్లాద వాతావరణం ఉండాలని రకరకాల మొక్కలను నాటించినట్లు సర్పంచ్ వాకిటి బ్రహ్మమ్మ వెల్లడించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవికుమార్,ఎస్ఎంసి చైర్మన్ రాములు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎర్రబెల్లిని కలిసిన గౌడ నాయకులు



**దేవరుప్పుల, ఫిబ్రవరి 5 యదార్థవాది :** చిన్నమడూరు గ్రామం గౌడ నాయకులు ఆదివారం రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును హైదరాబాద్‌లోని మంత్రుల నివాసంలో చిన్నమడర్ గ్రామ సర్పంచ్ వంగ పద్మ వెంకటేశ్వర్లు ఎంపిటిసి గౌడుగు సుజాత మల్లికార్జున్ ఆధ్వర్యంలో గౌడ కులస్తులు అందరూ కలిసి గ్రామంలో గౌడ సంఘం కోసం మినీ ఫంక్షనల్‌ను కోరడం జరిగింది,దానికి ఎర్రబెల్లి దయాకర్ రావు వెంటనే మిని ఫంక్షనల్ కోసం 15 లక్షలు మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారని గౌడ కులస్తులు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును గౌడ సామాజిక వర్గం తరపున పుష్పగుచ్ఛనందించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, విక్రమ్ రెడ్డి.మల్లికార్జున.యువజన నాయకులు వంగ అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి దేవాలయ భూమి పూజ



**దేవరుప్పుల, ఫిబ్రవరి 5 యదార్థవాది :** దేవరుప్పుల మండల కేంద్రంలో ముదిరాజ్ కులస్థుల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లీ దేవాలయం భూమి పూజ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని భూమి పూజ చేసారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సొసైటీ మండల అధ్యక్షులు నర్ర సోమశేఖర్, గ్రామ సొసైటీ అధ్యక్షులు బొందుగుల సోమయ్య, కార్యదర్శి బొజ్జం యాకయ్య, సభ్యులు బొందుగుల యాకయ్య, నర్ర మహేశ్, బొజ్జం యాదగిరి, సొసైటీ సభ్యులు బోందుగుల నర్సయ్య, బోందుగుల యాకయ్యా, పందేనబోయిన మధు, నర్ర స్వామి నిరటి రమేష్ నిరటి ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆఫీసర్స్ కాలనీ
## ముఖ ద్వారం ప్రారంభం



**మల్కాజిగిరి, ఫిబ్రవరి 5 యదార్థవాది :** నేరేడ్ మెట్: నేరేడ్ మెట్ డివిజన్ పరిధిలోని రామకృష్ణాపురం ఆఫీసర్స్ కాలనీ ముఖద్వారం ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆ కాలనీ అధ్యక్షులు ఆర్ ఆర్ మహాపత్ర, ఉపాధ్యక్షులు ఎం.రమేష్ యాదవ్ చేతుల మీదుగా కాలనీ ముఖ ద్వారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి సూచిక కాలనీ ముఖద్వారం అన్నారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు మాట్లాడుతూ... కొత్తగా ఎన్నుకోబడిన తర్వాత నెల రోజుల వ్యవధిలో కాలనీలో అభివృద్ధి పనులు చేశామని చెప్పారు. వీధి దీపాలు రోడ్లు డ్రైనేజీ 10సంవత్సరాల నుండి పరిష్కారం కానీ పనులను చేశామన్నారు.కాలనీ అభివృద్ధి విషయంలో రాజీ పడే ప్రసక్తేలేదని స్పష్టం చేశారు.అందరి సలహాలు, సూచనలతో కాలనీ సర్వతోముఖాభివృద్ధికి తమ శాయశక్తులా పని చేస్తున్నా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

## వేములవాడ క్రికెటర్లు..
## బరిలో దిగితే విజేతలు

**జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో ట్రోఫీని సాధించిన విఎండి టీమ్**



**వేముల వాడ, ఫిబ్రవరి 5 యదార్థ వాది :** వేముల వాడ పట్టణానికి చెందిన క్రికెట్ క్రీడాకారులు తమ ఉత్తమ ప్రతిభను కనబరుస్తూ రాష్ట్ర, జిల్లా స్థాయిలో గొప్పగా రాణిస్తున్నారు.ఎక్కడ క్రికెట్ పోటీలు జరిగిన సరే విజేతలగా నిలుస్తూ వేములవాడ కు పేరు ప్రఖ్యాతలు తీసుకువస్తున్నారు.రాజన్న సిరిసిల్లజిల్లాలో గతనెలనుండి నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ఆదివారంతో ముగిశాయి. ఈ ఫైనల్ మ్యాచ్‌లో పెద్దూరు జట్టు,వేములవాడ 11టీమ్ జట్ల మధ్య హెూరాహెూరీగా పోటీ జరిగింది.ఇందులో విఎండి 11 టీమ్ జట్టు కెప్టెన్ దను సారథ్యంలో విజేతగా నిలిచింది.మ్యాన్ అఫ్ ది మ్యాచ్, మ్యాన్ అఫ్ ది సిరీస్‌గా విష్ణు విరాట్ ను నిర్వహకులు ఎంపిక చేశారు.ఈ టోర్నమెంట్ ముఖ్య అతిదిగా వెచ్చేసిన సెస్ చేర్మెన్ చిక్కాల రామ రావు విజేతలకు 20 వేల నగదు,క్రీడాకారులకు ట్రోఫీలు అందజేశారు.జిల్లా స్థాయిలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో ఉత్తమ కనబర్చి వేములవాడ కు ట్రోఫీని సాధించిన క్రీడాకారులను పలువురు ప్రజాప్రతినిధులు,రాజకీయ నాయకులు,పుర ప్రముఖులు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల 7వ వార్డు కౌన్సిలర్ రెడ్డి నాయక్, 9వ వార్డ్ కౌన్సిలర్ లింగంపల్లి సత్యనారాయణ,టోర్నమెంట్ స్పాన్సర్ గండ్ర రమేష్ రావు,ఆర్గనైజింగ్ కమిటీ పెద్దూర్ లతో పాటు క్రీడాకారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్,2 సార్లు సీపీఎం, సీపీఐ,బీఆర్ఎస్ ఒక్కోసారి గెలిచాయి.గతంలో ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గంగా ఉన్న పాలేరు 2009లో జనరల్ సీటుగా మారింది.పాలేరు నియోజకవర్గంలో మొత్తం 2,15, 631 ఓటర్లున్నారు 2009,2014లో కాంగ్రెస్ తరపున రాంరెడ్డి వెంకటరెడ్డి విజయం సాధించారు. అనారోగ్యంతో వెంకటరెడ్డి మరణించడం వల్ల జరిగిన ఉపఎన్నికలో ఆయన సతీమణి రామిరెడ్డి సుచరితరెడ్డిని కాంగ్రెస్ పార్టీ తన అభ్యర్థిగా నిలబెట్టింది. అప్పటికే ఎమ్మెల్సీ కోటలో మంత్రిగా ఉన్న తుమ్మల నాగేశ్వరరావును అధికార టీఆర్ఎస్ పార్టీ పోటీ చేయించగా ఆయన 45 వేల భారీ మెజారిటీతో గెలిచారు. అయితే 2018లో జరిగిన సాధారణ ఎన్నికల్లో మళ్ళీ తుమ్మల నాగేశ్వరరావు పై ఈసారి తెలంగాణ వ్యాప్తంగా చూస్తే పాలేరు సీటుకే అధిక డిమాండ్ ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. ప్రధానంగా వైఎస్సార్ టీపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య గట్టి పోటీ ఉండబోతున్నట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.కాంగ్రెస్ ఓటు బ్యాంకు బలంగా ఉన్నప్పటికీ వైఎస్ రాజశేఖరరెడ్డి బిడ్డగా వైఎస్ షర్మిలకు కలిసొస్తుందని అంటున్నారు. బీ.ఆర్.ఎస్ పార్టీలో ఉన్న వర్గ విబేధాలు షర్మిలకు మరో కలిసొచ్చే అంశంగా చెబుతున్నారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ రెండు వర్గాలుగా విడిపోయి కేసులు పెట్టుకోవడం ఒకరిపై మరొకరు విమర్శలు చేసుకోవడం వ్యతిరేక సభలు, సమావేశాలు నిర్వహించడం వంటి ఘటనలు బీఆర్ఎస్ పార్టీకి కొంత మైనస్ అవుతుందనే వార్తలు వస్తున్నాయి.తుమ్మల లేదా కందాలలో ఎవరికైనా ఒక్కరికే గులాబీ పార్టీ సీటు ఇస్తుంది.దీంతో ఆటోమేటిక్గా రెండో వ్యక్తి ప్రత్యర్థిగా మారే పరిస్థితులుంటాయి.పార్టీలోని వర్గ విభేదాలు ప్రత్యర్థులకు అవకాశం ఇచ్చినట్లవుతుందని బీఆర్ఎస్ కేడర్ ఆందోళన చెందుతోంది. ఉపేందర్ రెడ్డి కి కలిసొచ్చే అంశం ఎమ్మెల్యే ఉపేందర్ రెడ్డికి కలిసొచ్చే అంశం సొంత డబ్బుతో విద్యార్థులకు ఫ్రీ కోచింగ్,నియోజకవర్గంలో మరణించిన ప్రతి కుటుంబానికి 10 వేలు ఆర్థిక సాయం, రైతులు వెళ్లేందుకు డొంక రోడ్ల మరమ్మతులు, దేవాలయాలకు,మసీదులకు, చర్చిలకు విరాళం అందించడంతో కొంత సానుకూలంగా కనిపిస్తోంది.

# తెలుగుదేశంలోకి భారీగా చేరికలు



**కాకినాడ, ఫిబ్రవరి 5 యదార్థవాది :** స్థానిక కోనేటి వీధి వద్ద గల నూకాలమ్మ తల్లి ఆలయం వద్ద వైసీపీ యువనేత జగ్గంపేట శ్రీకృష్ణ యాదవ సంఘం అధ్యక్షులు వైభోగుల శ్రీనివాస్ యాదవ్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి జ్యోతుల నెహ్రూ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ముందుగా వారి కుల దైవం శ్రీకృష్ణుడికి పూలమాలవేసి దర్శనం చేసుకున్నారు. అనంతరం టిడిపిలో చేరిన వారందరికీ జ్యోతుల నెహ్రూ జ్యోతుల నవీన్ లు టిడిపి కండువాలు వేసి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా స్వాగతించారు. వైబోగుల శ్రీనివాస్ యాదవ్ నాయకత్వంలో ఈగల వీరబాబు, సప్ప సత్య ప్రసాద్, సుంకర సత్తిబాబు కిలాడి తిరుపతిరావు, చలికి బాబి తదితరుల ఆధ్వర్యంలో సుమారు 50 కుటుంబాల యాదవ కులస్తులు టిడిపిలో చేరారు, సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ కోసం కల్మషం లేకుండా పనిచేసే వ్యక్తి పార్టీ ప్రతిష్టకు పనిచేసే వ్యక్తి వైభోగల శ్రీనివాస్ యాదవ్ అని ఆయనకు పార్టీలో తగిన గుర్తింపు ఇస్తామని అన్నారు. ఈ నాలుగు సంవత్సరాలు పరిపాలనలో పేద ప్రజలపై భారం మోపుతూ అన్ని రకాల రేట్లు పెంచేశారని అన్ని రంగాల్లో రాష్ట్రం వెనుకబడిపోయిందని నేను ఎమ్మెల్యేగా నాలుగు ఇరిగేషన్ ప్రాజెక్టులు తీసుకొస్తే ఈ ఎమ్మెల్యే తీసుకొచ్చిన మల్ల వరం ఎత్తిపోతల పథకాన్ని నిర్వీర్యం చేసిన వ్యక్తి అని అన్నారు. నేను 43 సంవత్సరాల రాజకీయ చరిత్ర భూముల అమ్ముకుంటుంటే ఇప్పుడు వచ్చిన ఎమ్మెల్యే నాలుగు సంవత్సరాలలోనే అవినీతి సొమ్ముతో వందల ఎకరాలు కొనుక్కున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు పాండ్రంగి రాంబాబు, కొత్త కొండబాబు, రేఖ బుల్లి రాజు, వేములకొండ జోగారావు వైభోగుల కొండబాబు యాదవ్ సాంబత్తుల చంద్రశేఖర్ పీల మహేష్, కురుమళ్ళ నాగేశ్వరరావు కొండ్రోతు శ్రీను రాయి సాయి, సంగిశెట్టి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# నెల రోజులు వుతున్నా.. ధాన్యం డబ్బులు చెల్లించరా



**బయ్యారం, ఫిబ్రవరి 5 యదార్థవాది :** బయ్యారం మండలం పరిధిలో బయ్యారం పెద్ద చెరువు కింద రైతులు ఆరుగలం శ్రమ కూర్చి పెట్టుబడులు పెట్టి పండించిన వరి ధాన్యం ప్రభుత్వం కొనుగోలు సెంటర్లలో ఓసి కాంటాలు పెట్టి లారీలకు ఎత్తి మిల్లర్లకు తరలించి నెలరోజుల అవుతున్న వారి ధాన్యం డబ్బులు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో రైతు సహకార సంఘం నుండి 10 సెంటర్ల నుండి ఏసీ గ్రేడ్ ధాన్యం 310739 బ్యాగుల ధాన్యం సుమారుగా 2850 మంది రైతుల వద్ద ధాన్యం సేకరించారు. అదేవిధంగా మండలంలోని ఐకెపి ఎనిమిది సెంటర్ల ద్వారా 2,73,754 బస్తాల ధాన్యం 1849 మంది రైతుల నుండి దాన్యం సేకరించి మిల్లులకు తరలించారు. ఇంతవరకు బాగానే ఉన్నా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు సెంటర్ నుండి మిల్లులకు తరలించిన 24 గంటలలో రైతు బ్యాంకు అకౌంట్లో డబ్బులు పడతాయని చెప్పినా ఆచరణ లో మాత్రం కనబడటం లేదు. ధాన్యం కాంటాలు పెట్టి మిల్లులకు వెళ్లి నెల రోజులు అవుతున్న రైతులకు డబ్బులు రాక పోవడం తో క్షేత్రస్థాయిలో రైతులు పెట్టుబడులకు తెచ్చిన అప్పుల వాళ్లు హార్వెస్టర్ మిషన్ కోత పట్టాలకు ఇతర పెట్టుబడులు పెట్టిన వారికి డబ్బుల కోసం వచ్చిన వారికి సమాధానం చెప్పలేక పోతున్నామని బయ్యారం రైతులు ఆవేదన వ్యక్తం చేశారు సుమారు మండలంలో 1200 మంది రైతులకు డబ్బులు సుమారుగా 17 కోట్ల రూపాయలు పెండింగ్లో ఉన్నట్లు సమాచారం. ఇకనైనా వెంటనే రైతులకు ధాన్యం డబ్బులు రైతు ఖాతాలో వెయ్యాలని పాలు రైతులు సంఘాలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# వైభవంగా చిత్తారమ్మ తల్లి జాతర



జాతరకు హాజరైన టిపిసిసి అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి

**శామీర్ పేట, ఫిబ్రవరి 5 యదార్థవాది :** శామీర్ పేట మండలం పొన్నాల్ గ్రామంలో గ్రామస్తుల ఆరాధ్య దేవతలైన గండి చిత్తారమ్మ తల్లి, పెద్దమ్మ తల్లుల జాతరను ఆదివారం గ్రామస్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ జాతరకు గ్రామ సర్పంచ్ సూకన్య సత్యనారాయణ గౌడ్ గ్రామ ఉప సర్పంచ్ గడ్డం రమేష్ గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆహ్వానం మేరకు టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి హాజరై అమ్మవార్లను దర్శించుకుని ,పూజా కార్యక్రమాలు నిర్వహించి, జాతరను ఇంత అద్భుతంగా నిర్వహించిన గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని, గ్రామ పెద్దలను అభినందించారు. ఈ జాతర లో హరి వర్ధన్ రెడ్డి తో పాటు శామీర్ పేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ గౌడ్ ఉద్దెమర్రి గ్రామ మాజీ సర్పంచ్ దోసకాయల వెంకటేష్ నాగేష్ గౌడ్ తుంకి బిక్షపతి రాజయ్య ఊరడి వెంకటేష్ సదాని ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# మర్కోక్ మండల బిజెపి సమావేశం



**మర్కోక్, ఫిబ్రవరి 5 యదార్థవాది :** మర్కో క్ మండల బిజెపి కార్యవర్గ సమావేశం ఆదివారం మండల కేంద్రంలో అధ్యక్షుడు తడుపునూరి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు పేర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ముఖ్యంగా బూత్ కమిటీల నిర్మాణం సమస్త గత నిర్మాణం మండలంలో నెలకొన్న ప్రజా సమస్యలు ముఖ్యంగా ఎర్రవెల్లి నరసన్నపేటలో జరుగుతున్నటువంటి డబల్ బెడ్ రూమ్‌ల అవకతవకలు, మిగిలిన గ్రామాల్లో డబుల్ బెడ్రూంల కేటాయింపులు జరగాలని కోరారు. రెండు సంవత్సరాల క్రితం కొండపోచమ్మ ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేస్తానని చెప్పి ఇప్పటివరకు రోడ్లు వేయకపోవడం హైదరాబాద్ నుంచి ఎంతోమంది వచ్చి ఇక్కడ నీటి వసతులు కూర్చోడానికి ఏలాంటి వసతులు లేక పోవడంతో తిరిగి వెళ్లిపోవడం జరుగుతుందని వెంటనే వీటిపై చర్యలు చేపట్టాలని సమావేశంలో విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మార్క్ క్ మండల్ ప్రధాన కార్యదర్శి మాచిరెడ్డి తిరుపతిరెడ్డి బీజేవైఎం అధ్యక్షులు కుషాల్ సింగ్ బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి ఎర్రగుంట ప్రవీణ్ మండల్ ఉపాధ్యక్షులు రాజేందర్ సింగ్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు పత్తి మహేష్ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు సామిల్ అంజిరెడ్డి కర్ణాకర్, 23 బూతు అధ్యక్షులు పాల్గొన్నారు.



గజ్వేల్ పిఎన్ఆర్ గార్డెన్ లో ఆదివారం జరిగిన రెడ్ల ఆత్మీయ సభకు బుట్టమ్మ మాధవరెడ్డి ఆధ్వర్యంలో పలు అంశాలను తీర్మానించారు. రెడ్డి జాగృతిలో ప్రతి రెడ్డిలు తమ హక్కుల కోసం అభివృద్ధి కోసం ఐక్యతతో కలిసి సాగాలని విజ్ఞప్తి చేశారు. ఆత్మగౌరవంతో జీవిద్దాం అనే నినాదంతో రాష్ట్రంలోనే సీఎం నియోజకవర్గంలో మొట్టమొదటి సభ ఏర్పాటు చేయడం జరిగింది. దీనిలో మర్కోక్ మండల్ నరసన్నపేట గ్రామం నుండి కానుగంటి నారాయణరెడ్డి మాచిరెడ్డి తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

–మర్కోక్, ఫిబ్రవరి 5 యదార్థవాది

## హాత్ సే హాత్ జోడోకు నేడు శ్రీకారం

**టిపిసిసి ఉపాధ్యక్షులు రమేష్ మహారాజ్**



**తాండూరుద, ఫిబ్రవరి 5 యదార్థవాది :** బషీరాబాద్ మండల పరిధిలోని నావంద్గి గ్రామ శివారులోని శివుని ఆలయంలో టిపిసిసి ఉపాధ్యక్షులు ఎం.రమేష్ మహారాజ్ ఆధ్వర్యంలో సోమవారం శివపార్వతుల కళ్యాణ మహెూత్సవం నిర్వహించడం జరుగుతుంది. టిపిసిసి ఉపాధ్యక్షులు యం. రమేష్ మహారాజ్ పల్లకి సేవలో, శివపార్వతుల కళ్యాణ మహెూత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. భక్తులు శివ పార్వతి కళ్యాణ మహెూత్సవంలో అధిక సంఖ్యలో పాల్గొనాలని టిపిసిసి ఉపాధ్యక్షులు యం. రమేష్ మహారాజ్ కోరారు. అన్న ప్రసాదం స్వీకరించాలని కోరారు. అనంతరం హాత్ సే హాత్ జోడో కార్యక్రమం మధ్యాహ్నం 3 గంటలకు నావంద్గి గ్రామం నుండి ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా 4 గంటలకు గంగ్వార్ గ్రామంలో హాత్ సే హాత్ జూడో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వివరించారు. కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని హాత్ సే హాత్ జోడో కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

## మార్చి 19న..
## దేవస్థాన సేవా సమితికి ఎన్నికలు



**బాగ్ అంబర్ పేట్, ఫిబ్రవరి 5 యదార్థ వాది** అంబర్ పేట్ మున్సిపల్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం దేవస్థాన సేవాసమితి సర్వసభ్య సమావేశం వేడివేడిగా జరిగింది. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్లు పంజాల జ్ఞానేశ్వర్ గౌడ్, బి.వెంకట రెడ్డి, కెప్టెన్ కృష్ణ, శ్రీనివాస్ ముదిరాజ్, దేవస్థాన సేవాసమితి కార్యవర్గం, సేవా సమితి సభ్యులు పాల్గొని వివిధ అంశాలపై చర్చించారు. ప్రధానంగా ఈ సమావేశంలో కొత్త సభ్యత్వం, దేవస్థాన సేవా సమితి ఎన్నికలు, హనుమాన్ దేవాలయ పునర్నిర్మానంపై నిర్ణయం తీసుకోవాలని అబ్బగాని జీవన్ గౌడ్, దేవర్పుల శ్రీకాంత్, సంజీవ్ చారి, కోట్ల రాము, మహేందర్ గౌడ్ లు డిమాండ్ చేశారు. ఎట్టకేలకు మార్చి 19న దేవస్థాన సేవా సమితికి ఎన్నికలు జరపాలని అంబర్ పేట గ్రామ పెద్దలు ఏకగ్రీవంగా తీర్మానించారు. కొత్త సభ్యత్వం పై సభ్యులు లేవనెత్తిన డిమాండ్ పై కొత్త కమిటీ ఎన్నికైన తర్వాత దానిపై నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. మరణించిన దేవస్థాన సేవా సమితి సభ్యుల తాలుకు కుటుంబ సభ్యులకు ముందుగా సభ్యత్వం ఇవ్వాలని నిర్ణయించారు .సుదీర్ఘకాలం తర్వాత జరిగిన ఈ సమావేశంలో పెద్ద సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

## హిందూ ధర్మ రక్షకుల
## ఆత్మీయ సమ్మేళనం



**హైదరాబాద్, ఫిబ్రవరి 5 యదార్థవాది** హిందూ ధర్మ రక్షకుల ఆత్మీయ సమ్మేళనం హైదరాబాద్ కొత్తపేటలో జరిగింది. ఈ సమావేశంలో హిందూ ధార్మిక సంఘాలు, కుల సంఘాల నాయకులు, వైద్యులు, న్యాయవాదులు,సినిమా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. హిందూధర్మం, హిందూ దేవుళ్ళు, అయ్యప్ప స్వామి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న వారిని జేఏసీ ప్రతినిధులు చట్టరీత్యా ఎదుర్కోవాలని తీర్మానించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అయ్యప్ప భక్తులు ఏకతాటిపై వచ్చి ప్రతిఘటించాలని వారు పిలుపునిచ్చారు.అయ్యప్ప జేఏసీ (తెలంగాణ)ప్రతినిధులు బాల క్రిష్ణ గురుస్వామి, నాయిని బుచ్చి రెడ్డి గురుస్వామి, రాధా క్రిష్ణ గురుస్వామి, ప్రేమ్ గాంధీ గురుస్వామి లా అద్వర్యం లో ఈ సమావేశం జరిగింది.

## బంజారా సేవా సంఘం.. వర్కింగ్ ప్రెసిడెంట్ గా తిరుపతి నాయక్



**వేములవాడ, ఫిబ్రవరి 5 యదార్థవాది :** రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణానికి చెందిన గుగులోత్ తిరుపతి నాయక్ ఆదివారం జరిగిన అఖిల భారత బంజారా సేవా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన గుగులోతు తిరుపతి నాయక్ ను జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోత్ తిరుపతి నాయక్ మాట్లాడుతూ బంజారా సేవా సంఘం బలోపేతానికి,సంక్షేమానికి కృషి చేస్తానని గుగులోత్ తిరుపతి తెలిపారు.

## మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షులుగా సత్యం



**ధర్మారం, ఫిబ్రవరి 5 యదార్థవాది :** తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ మున్నూరు కాపు సంఘం పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులుగా బొట్లవనపర్తి గ్రామానికి చెందిన ఆకారి సత్యం పటేల్ ను నియమిస్తూ ఆదివారం నియామక పత్రం జారీ చేశారు. ఈ సందర్భంగా ఆకారి సత్యం మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం సభ్యులకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి మరియు సంక్షేమం కొరకు పాటుపడతానని తెలిపారు. జిల్లాలోని మున్నూరు కాపు సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. నియామకానికి సహకరించిన మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు డా.కొండ దేవయ్య పటేల్ సంఘ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సరస్వతి ఆలయంలో పౌర్ణమి పూజలు



**చొప్పదండి, ఫిబ్రవరి 5 యదార్థవాది** చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ మేరకు ఆదివారం అభిషేకం, హోమం పూజలను వేద పండితులు ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి, శ్రీ భాష్యం నవ్య కుమారులు నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం పల్లకి సేవ, ఉంజల్ సేవ, కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. అన్నదానానికి సహకరించిన దాతలకు ఆలయ కమిటీ కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రహరీ నిర్మాణానికి ఐదు లక్షలు



**ధర్మారం, ఫిబ్రవరి 5 యదార్థవాది** మండలంలోని బొట్లవనపర్తి గ్రామ యాదవ సంఘం కమ్యూనిటీ హాల్ ప్రహరీ గోడ నిర్మాణం కోసం రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ 5 లక్షల రూపాయలు మంజూరు చేశారు. మంజూరైన ప్రొసీడింగ్ పత్రాన్ని ఆదివారం బొట్లవనపర్తి గ్రామ సర్పంచ్ రెడపాక ప్రమీల శ్రీనివాస్ యాదవ సంఘం సభ్యులకు అందజేశారు.అనంతరం ప్రహరీ గోడ నిర్మించడం కొరకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.అనంతరం గ్రామంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా సర్పంచ్ ప్రమీల భక్తులకు ఇబ్బందులు కలగకుండా చుట్టుపక్కల పరిసర ప్రాంతాలను పరిశీలించి శుభ్రం చేయించారు. గ్రామంలోని వేలసిన శ్రీ సమ్మక్క సారలమ్మ కు భక్తులు మొక్కులు చెల్లించి అమ్మవార్ల ఆశీర్వాదం పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బత్తిని సంతోష్,కో ఆప్షన్ సభ్యులు బోట్ల శేఖర్,బుచ్చయ్య పల్లి గ్రామ సర్పంచ్ ఇమ్మడిశెట్టి కొమురయ్య, మండల డా.బి.ఆర్.అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు రెడపాక శ్రీనివాస్,యాదవ సంఘం అద్యక్షులు జెల్ల సంపత్, మల్లన్న దేవస్థానం చెర్మెన్ దరవేని నర్సయ్య, కమ్యూనిటీ పెద్దలు పాల్గొన్నారు.

# ఆర్ యుబీ పనులను ప్రారంభించాలి

**మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు**



**మల్కాజిగిరి, ఫిబ్రవరి 5 యదార్థవాది :** నేరేడ్ మెట్ వాజ్ పేయినగర్ ఆర్ యుబి పనులను వెంటనే ప్రారంభించాలని మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు డిమాండ్ చేశారు. ఆదివారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో వాజ్ పేయ్ నగర్ రైల్వే గేట్ వద్ద నిర్వహించిన నిరాహార దీక్షలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినిత్యం విపరీతమైన ట్రాఫిక్ తో ఉండే ఈ రైల్వే గేటు వద్ద ఆర్.యు.బి ని ఏర్పాటు చేయాలని దశాబ్దాల కాలంగా ఇక్కడి ప్రజలు, రాజకీయ పార్టీలు పోరాటం చేస్తున్నాయని తెలిపారు. ఈ పోరాట ఫలితంతో 2014 సంవత్సరంలో రైల్వే శాఖ ఆర్.యు.బికి అనుమతి ఇచ్చిందని, కానీ నేటి వరకు నిధులు కేటాయింపుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రాకపోవడంతో గత ఎనిమిదేళ్లుగా ఇక్కడ ఆర్.యు.బి పనులు ప్రారంభానికి నోచుకోలేదని విమర్శించారు. దీనిలో భాగంగా బిజెపి ఆధ్వర్యంలో పలు మార్లు ఇక్కడ ఆందోళన కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఇదే విధంగా ఆదివారం బిజెపి ఆధ్వర్యంలో మరో మారు వాజ్ పేయి నగర్ రైల్వే గేట్ వద్ద నిరాహార దీక్ష చేపట్టినట్లు ఆయన చెప్పారు. వెంటనే ఆర్.యు.బి పనులను ప్రారంభించాలని, లేని పక్షంలో వాజిపేయి నగర్‌లో ఆర్.యు.బి ప్రారంభించే వరకు ప్రభుత్వంపై పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. బిజెపి నాయకుడు బక్క నాగరాజు అధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ డిస్టిక్ ప్రెసిడెంట్ హరీష్ రెడ్డి బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు భాను ప్రకాష్ కార్పొరేటర్లు రాజ్యలక్ష్మి సునీతా యాదవ్ శ్రావణ్ బిజెపి మల్కాజిగిరి అసెంబ్లీ కన్వీనర్ సదానంద గౌడ్ మల్కాజిగిరి పార్లమెంట్ కన్వీనర్ ఆర్ కె శ్రీనివాస్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వా సంశెట్టి శ్రీనివాస్ ఆనంద్ గౌలీకర్ నరసింహ గౌడ్ బాల్ లింగం ఓబిసి కన్వీనర్ విటోబా జీకే హనుమంత రావు, వి కె మహేష్ నరహరి తేజ డివిజన్‌ల ప్రెసిడెంట్లు, బిజెపి నాయకులు, కార్య కర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

### భవాని దేవాలయం నుండి..

# హాత్ సే హాత్ జోడో ప్రారంభం

**షాద్ నగర్ కాంగ్రెస్ నాయకులు కడెంపల్లి**



**షాద్ నగర్, ఫిబ్రవరి 5 యదార్థవాది** హత్ సే హత్ జోడో యాత్ర కార్యక్రమాన్ని షాద్ నగర్ నియోజక వర్గంలో సోమవారం ఏలికట్ట భవానమ్మ దేవాలయం నుండి ప్రారంభం చేస్తున్నట్టు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. హత్ సే హత్ జోడో షాద్ నగర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమీక్ష సమావేశం షాద్ నగర్ సీనియర్ నాయకులు దంగు శ్రీనివాస్ యాదవ్ ఇంట్లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కడేంపల్లీ శ్రీనివాస్ గౌడ్ నాయకత్వంలో హత్ సే హత్ జోడో కరపత్రాలు విడుదల చేశారు. పలు అంశాలపై చర్చించి రేపటి నుండి ఇంటింటికి ఈ కార్యక్రమాన్ని ప్రతి గ్రామాన ప్రతి గడపకు హత్ సే హత్ జోడో చేరే విధంగా ప్రజలను చైతన్యపరిచి, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలో తెచ్చే విధంగా అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్న నాయకులు ఎన్ఎస్ యుఐ జాతీయ కోఆర్డినేటర్ దినేష్ సాగర్, తెలంగాణ స్టేట్ యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ మధు, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిలు రవీందర్. పెండ్లిమడుగు వంశీ, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ యాదవ్, కార్యదర్శి ఉదయ్ గౌడ్, షాద్ నగర్ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ కాట సుధీర్ జనరల్ సెక్రెటరీ మెరాజ్, కొత్తూరు మున్సిపల్ కౌన్సిలర్స్ మాదారం నరసింహం, సోమ్లా నాయక్,జే శ్రీనివాస్, ఎంపీటీసీ రవీందర్ నాయక్,మాజీ ఎంపీటీసీ మాదారం కృష్ణ గౌడ్, సీనియర్ నాయకుడు జనార్దన్ రెడ్డి, మూర్తి ఎలికట్ట వార్డ్ నెంబర్ అశోక్, యూత్ కాంగ్రెస్ కొత్తూరు మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, నందిగామ మండల అధ్యక్షుడు కృష్ణ, ఫరూఖ్ నగర్ మండల అధ్యక్షుడు మహేష్ గౌడ్, కొందుర్గ్ మండల అధ్యక్షుడు ఆవుల శ్రీకాంత్. కేశంపేట్ మండల అధ్యక్షుడు శివ,షాదనగర్ మునిసిపల్ అధ్యక్షుడు అక్రంలాల, కొత్తూరు మున్సిపల్ అధ్యక్షుడు యసీన్, మహేందర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి.. 25లక్షల బీమా చెక్కు



**చిగురుమామిడి, ఫిబ్రవరి 5 యదార్థవాది** కమలాపూర్ మండలం బీంపల్లి గ్రామానికి చెందిన సులుగూరి విజయ్ కుమార్ అనే వ్యక్తి 108 అంబులెన్స్ లో ఫైలెట్ గా ఉద్యోగం చేస్తున్నాడు. కాగా ఇతను ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. విజయ్ కుమార్ మూడు సంవత్సరాల క్రితం హెచ్డిఎఫ్సి లైఫ్ ఇన్సూరెన్స్‌లో 25లక్షలకు టర్మ్ పాలసీని కొనుగోలు చేశాడు.విజయ్ కుమార్ అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించడంతో ఆదివారం చిగురుమామిడి మండల కేంద్రంలో హెచ్డిఎఫ్సి లైఫ్ ఇన్సూరెన్స్ తరపున వచ్చిన 25లక్షల క్లయిమ్ చెక్కును విజయ్ కుమార్ భార్య సులుగూరి రజితకు అందించారు. ఈ సందర్భంగా మృతుడి భార్య రజిత మాట్లాడుతూ తన కుటుంబం వీధిపాలు కాకుండా తన భర్త విజయ్ కుమార్ హెచ్డిఎఫ్సి లైఫ్ లో టర్మ్ పాలసీ తీసుకోవడంతో మాకు ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశం మళ్లీ వచ్చిందన్నారు.ఇలా వచ్చిన ఇన్సూరెన్స్ డబ్బులతో ఇద్దరు పిల్లలను భవిష్యత్తులో ప్రయోజకులుగా చేసుకుంటానని ఈసందర్భంగా తెలిపారు. హెచ్డిఎఫ్సి లైఫ్ ఇన్సూరెన్స్ సేవలకు రుణపడి ఉంటానన్నారు. అనంతరం బ్రాంచ్ మేనేజర్ బొంత శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎంత చిన్న ఉద్యోగం చేసినప్పటికీని, వారి సంవత్సర ఆదాయానికి 20 రెట్లకు తగ్గకుండా టర్మ్ ఇన్సూరెన్స్ తీసుకోవడం వలన విపత్కర సందర్భాల్లో కుటుంబానికి ఆర్థిక భరోసాను ఇస్థామని,ఎటువంటి మరణానికైనా ఇన్సూరెన్స్ కవర్ అవుతుందని ఇన్సూరెన్స్ ప్రాముఖ్యతను తెలిపారు. ఈకార్యక్రమంలో హెచ్డిఎఫ్సి ఏజెన్సీ లీడర్ ఉప్పలపాటి శ్యాం ప్రసాద్, ఫైనాన్షియల్ కన్సల్టెంట్ పోలోజు సదాచారి, ఫైనాన్సిల్ అడ్వైజర్ రాకం కరుణాకర్, మృతుని కుటుంబ సభ్యులు గుండ మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# చిన్ననాటి మిత్రుడికి ఆర్థిక సాయం



**అనంతగిరి, జనవరి 5 యదార్థవాది :** మండల పరిధిలోని ఖానాపురం గ్రామానికి చెందిన రెడ్డబోయిన రంగయ్య ఇటీవల రోడ్డు ప్రమాదం జరగడంతో కాలుకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే కుటుంబాన్ని నడిపించే యజమాని మంచానికే పరిమితం కావడంతో ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతుంది. చిన్ననాటి స్నేహితుడు కావడంతో విషయం తెలుసుకున్న తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మల్లె బోయిన అంజి యాదవ్ ఖానాపురం గ్రామంలో ఇంటి వద్ద రంగయ్యను పరామర్శించి ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆర్థిక సాయం అందించి అధైర్య పడవద్దు అనే విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం అదే గ్రామానికి చెందిన గ్రామ మాజీ సర్పంచ్ గాదే వెంకన్న గత వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై కాలుకు తీవ్ర గాయాలు కావడంతో వెంకన్నను పరామర్శించారు. ఆయన వెంట బీసీ సంఘం నాయకులు కొలిచలం శ్రీను కత్తి మాల వెంకన్న శ్రీకాంత్ మిత్రులు ధరావత్ సైదులు గుండు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## వాయిస్ ఫర్ గర్ల్స్ పై అవగాహన బాలిక హక్కులపై అవగాహన పెరగాలి



**పినపాక, ఫిబ్రవరి 5 యదార్థవాది :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం పెంచిరెడ్డిపల్లి ఆశ్రమ పాఠశాలలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆడపిల్లలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని వారికి రాజ్యాంగం కల్పించిన హక్కులను అవకాశాలను అవగాహన చేసుకుంటేనే ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దుకోగలరని పినపాక ఎంపీపీ గుమ్మడి గాంధీ అన్నారు. బాలికల సంరక్షణ ఆరోగ్యం విద్య, స్వీయ రక్షణ తదితర అంశాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని బాలికలను ఉద్దేశించి మాట్లాడారు. సమాజంలో బాలికలు, మహిళలకు ఎదురవుతున్న చీదరింపులు, ఆకతాయిల నుంచి పొంచి ఉన్న ప్రమాదాలు ఎదుర్కొనేందుకు బాలికలు వివేచనతో మనోధైర్యంతో ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. వాయిస్ ఫర్ గర్ల్స్ అవగాహన కార్యక్రమం ప్రభుత్వం అన్ని పాఠశాలలో కళాశాలలో నిర్వహించడం ద్వారా బాలికల్లో మరింత అవగాహన పెంచేందుకు దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిలకు పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి బహుమతులను అందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మ,ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## వికలాంగుల ఖాళీలను భర్తీ చేయండి

**వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఎన్.వినయ్**



**నేరేడ్మెట్, ఫిబ్రవరి 5 యదార్థవాది :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సర అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపట్టే బడ్జెట్లలో వికలాంగులకు ఐదు కోట్ల రూపాయలను విడుదల చేయాలని, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఎన్. వినయ్ డిమాండ్ చేశారు. అదేవిధంగా వికలాంగులకు దళిత బంధు మాదిరిగా వికలాంగుల బంధు ఇవ్వాలని వికలాంగులకు ప్రస్తుతం ఇస్తున్న ఆసరా పెన్షన్ 3016 రూపాయల నుండి ఆరు వేల రూపాయలకు పెంచాలని దానికి కూడా ఈ బడ్జెట్ లో నిధులు విడుదల చేయాలని ఆయన కోరారు. ఆసరా పెన్షన్లు గతంలో లాగా మూడేళ్లు కాకుండా కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి బడ్జెట్ విడుదల చేయాలని ఆయన అన్నారు. అదేవిధంగా గత నాలుగు సంవత్సరాల నుండి వికలాంగుల ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేయలేదు, కావున వెంటనే ప్రతి డిపార్ట్మెంట్లో వికలాంగుల ఖాళీలను భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## కూకట్ పల్లిలో డ్రగ్స్ ముఠా అరెస్ట్



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 5 యదార్థవాది** బాలానగర్ జోన్ కూకట్ పల్లి డివిజన్ పరిధిలో ఐదుగురు సభ్యుల డ్రగ్స్ ముఠాను పోలీసులు వల పన్ని అరెస్ట్ చేయడం జరిగింది. కూకట్ పల్లిలో జరిగిన విలేకరుల సమావేశంలో బాలానగర్ జోన్ డిసిపి శ్రీనివాసరావు కేసుకు సంబందించిన వివరాలు వెల్లడించడం జరిగింది. వివరాల్లోకి వెళితే సైబరాబాద్ పరిధిలో డ్రగ్స్ అమ్మేవారిపై కొనే వారిపై నిఘా పెంచిన పక్షంలో గత శనివారం మాదక ద్రవ్యాల ముఠాపై పక్కా సమాచారం అందుకున్న సైబరాబాద్ ఎస్.ఓ.టి పోలీసులు, కూకట్ పల్లి పోలీసులు చేసిన జాయింట్ ఆపరేషన్‌లో రంగాధాముని చెరువు పై అనుమానాస్పదంగా తిరుగుతున్న ఐదుగురిని విచారించగా వారి వద్ద 18 గ్రాముల ఎం.డి.ఎం.ఏపేరుగల నిషేదిత మాదక ద్రవ్యాల ప్యాకెట్లను, నాలుగు సెల్ ఫోన్ల ను గుర్తించి స్వాదినం చేసుకొని అరెస్ట్ చేయడం జరిగింది. అరెస్ట్ అయిన వారిలో హరి కృష్ణ, సాయి కుమార్,కిరణ్ తేజ్,పవన్ కుమార్, రఘునందన్ సాంబ మూర్తి, కాగా వీరిలో సాయి కుమార్ అనే వ్యక్తి బెంగులూర్‌లో ఒక ప్రవేట్ కాంపినీలో పని చేస్తూ అక్కడ అలీ అనే నైజిరియన్‌తో సంబందాలు ఏర్పరుచుకుని డ్రగ్స్ హైదరబాద్ తరలించి వ్యాపారం చేస్తున్నట్లు డి.సి.పి వివరించారు. అరెస్ట్ అయిన ఐదుగురిని రిమాండ్ కు తరలించి ఇంకొక నైజిరియన్ నిందితుని కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలియజేస్తున్నారు. మాదక ద్రవ్యాల సరఫరా పై నిరంతర నిఘా కొనసాగుతుందని పోలీసులు తెలిపారు.

## హాత్ సే హాత్ జోడోను.. విజయవంతం చేయాలి: బానోత్ రమేష్



**కురవి, ఫిబ్రవరి 5 యదార్థవాది** టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హాత్‌సేహాత్ జోడో యాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ నాయకుడు రమేష్ నాయక్ అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు అధికార పార్టీ కేసీఆర్ మోసాలను ప్రజలకు ఎండగట్టేందుకు, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఫిబ్రవరి 6నుండి పాదయాత్ర మొదలు పెడుతున్న సందర్భంగా రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. తట్య తండ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బానోత్ రమేష్ నాయక్. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు జిల్లా అధ్యక్షుడు భరత్ చంద్రారెడ్డి సారథ్యంలో డోర్నకల్ నియోజకవర్గ అభ్యర్థి,టిపిసి,నెంబర్ డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ,కార్యకర్తలు, అభిమానులు, యువకులు ఈ పాదయాత్రను భారీ ఎత్తున విజయవంతం చేయాలని కోరారు.

# జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రారంభం

- 1013 కేసులు సివిల్ జడ్జి కోర్టుకు బదలాయింపు
- కోర్టు ప్రొసిడింగ్స్ స్థానిక భాషల్లో ఉండే దిశగా చర్యలు
- హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్



**ధర్మారంం, ఫిబ్రవరి 5 యదార్థవాది :** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ఆవిష్కరించారు.న్యాయ వ్యవస్థ పట్ల ప్రజలకు ఉన్న నమ్మకాన్ని సంరక్షించే దిశగా మనమంతా కృషి చేయాలని రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ అన్నారు.ఆదివారం ధర్మారం మండలంలోని నంది మేడారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవిష్కరించేందుకు రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్, హై కోర్టు జడ్జిలు పి.నవీన్ రావు,అడ్మినిస్ట్రేషన్ జడ్జి ఎన్.వి శ్రవణ్ కుమార్,14 మంది హై కోర్టు జడ్జిలు విచ్చేశారు.రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, హై కోర్టు జడ్జిలకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం. నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, రామగుండం పోలీస్ కమిషనర్ రమా రాజేశ్వరి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆర్.సురేష్ బాబులు స్వాగతం పలకగా, పండితులు వేదమంత్రాల మధ్య పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జూనియర్ సివిల్ జడ్జి కోర్టును ప్రారంభించి సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ మాట్లాడుతూ తనకు తెలుగు భాష పై మక్కువ ఉందని, చిన్నతనంలో స్వర్గీయ ఎన్టీఆర్ ప్రసంగం విని ఆయన హిందీ భాష పట్ల ఆశ్చర్యపోవడం జరిగిందని,తెలుగు భాషలో ఇంకా ఆకర్షణీయంగా మాట్లాడేవారు అని తెలిపారు. కోర్టులలో వాడే భాష స్థానిక ప్రజలకు అర్థమయ్యే రీతిలో ఉంటే మరింత చేరువగా న్యాయ వ్యవస్థ పని చేయగలుగుతుందని ప్రధాన న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు.సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నరసింహ ఇటీవల నిర్వహించిన సమావేశంలో న్యాయ పుస్తకాలను తెలుగులో ముద్రించడం, తెలుగు భాషలో న్యాయ కోర్సులు, బోధనకు గల ఆవశ్యకత ప్రాముఖ్యతను వివరించారని అన్నారు. పెద్దపల్లి జిల్లాలోని అన్ని కోర్టుల పరిధిలో 16 వేల 465 కేసులు పెండింగ్ లో ఉన్నాయని, న్యాయవ్యవస్థలో ఉన్న పెండింగ్ కేసుల పరిష్కారానికి మౌలిక వసతుల మెరుగుదల నూతన కోర్టుల ఏర్పాటు వంటి చర్యలు తీసుకుంటున్నామని న్యాయవాదులు,ప్రజలు సైతం సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం పాల్గొన్న రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ నవీన్ రావు మాట్లాడుతూ తన గ్రామంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు కావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు.కోర్టులో ఉన్న పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రతి ఒక్కరు సహకరించాలని,ఒక్కో కేసు ఇరవై,ముప్పై సంవత్సరాల పాటు సాగడం వల్ల ఎవరికి న్యాయం జరగదని ఆయన అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో పాల్గొన్న అడ్మినిస్ట్రేటివ్ జడ్జి ఎన్.వి.శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ పెండింగ్ కేసుల పరిష్కారానికి సాంకేతికతను వినియోగిస్తూ నూతన కోర్టుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.నంది మేడారంలో ఏర్పాటు చేసిన జూనియర్ సివిల్ జడ్జి కోర్టు పరిధికి 281 సివిల్ కేసులు,732 క్రిమినల్ కేసులు మొత్తం 1013 కేసులు బదిలీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు.అనంతరం స్థానిక ప్రజా ప్రతినిధులు, జిల్లా బార్ అసోసియేషన్ సభ్యులు రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, హైకోర్టు జడ్జిలను సత్కరించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ప్రిన్సిపాల్ జిల్లా సెషన్స్ జడ్జి ఎం.నాగరాజు, పెద్దపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్.సురేష్ బాబు సెక్రటరీ భాస్కర్ ప్రజాప్రతినిధులు న్యాయాధికారులు, న్యాయవాదులు పోలీస్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yaadharthavaadhi@gmail.com
TEL TEL No.: 02022 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.